

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 01, మే 2025 పేజీలు - 8


# మే 4న నీట్ యుజి-2025 ప్రవేశ పరీక్ష

## - నీట్ ప్రవేశ పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

## - నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

## - నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సూచనలను తు.చ తప్పకుండా పాటించాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

మే 4న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్) అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. నీట్ యూజీ -2025 ప్రవేశ పరీక్ష నిర్వహణ పై బుధవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలన్నారు. నీట్ - 2025 ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని, జిల్లాలో 2048 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్ష రాయనున్నారని, ఇందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రంలో 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా, ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చేయవలసిన, చేయకూడని పనులపై జిల్లా కలెక్టర్ స్పష్టంగా వివరంగా ఈ క్రింది విధంగా తెలియజేశారు. నీట్ ప్రవేశ పరీక్ష మే 4న మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుంది. మధ్యా ఓహ్నం 1.30 తర్వాత ఎవరిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. అభ్యర్థులు అడ్మిట్ కార్డులో ఉన్న సూచనలు అన్నింటిని తు.చ తప్పకుండా పాటించాలి. ముఖ్యంగా అభ్యర్థులు ఆభరణాలు, భారీ దుస్తులు,బూట్లు ధరించి పరీక్ష కేంద్రంలోకి రాకూడదు. అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటో ఒకటి, అలాగే 4 × 6 పోస్ట్ కార్డు సైజు కలర్ ఫోటోతో రావాలి. గుర్తింపు కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్ లేదా కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా ఇతర ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలి. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరగదు. జామెట్రిక్ బాక్సులు, మొబైల్ ఫోన్, బ్లూటూత్, వాలెట్, రిస్ట్ వాచ్, కెమెరా, బెల్టు, గూగుల్స్, ఆహార పదార్థాలు, వాటర్ బాటిల్, పెన్,స్కేల్, రైటింగ్ ప్యాడ్, లాగ్ టేబుల్, క్యాలిక్యులేటర్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదు. పెన్ను పరీక్ష కేంద్రంలోనే ఇవ్వడం జరుగుతుంది. నీట్ పరీక్ష పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్ష నిర్వహించే రోజు పరీక్ష కేంద్రాల పరిధిలో పూర్తి బందోబస్తుండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలతో పాటు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని, నీట్ పరీక్ష కోసం ప్రత్యేకించి వాట్సప్ గ్రూపును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల

మిగతా 2లో

# ప్రతి భూ సమస్యకు పరిష్కారం భూ భారతి చట్టం

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



చింతపాలపాలెం, మేజర్‌న్యూస్ ః ప్రతిఒక్కరి భూ సమస్యకు పరిష్కారం అందించే ందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన భూభార తి పథకానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి పథకం అవగాహన సదస్సులో కలెక్టర్ నందలాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.ఇప్పటి భూ రికార్డులు భవిష్యత్తు తరాలకు కూడా స్పష్టత కలిగేలా భూభారతి వ్యవస్థ రూపొందించబడినది, ఏ భూమికి ఎవరి హక్కు ఉంటుందో, ఎలాంటి వివాదాలు ఉన్నాయో అన్ని డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా తమ భూములకు సంబంధించిన సమస్యలను భూభారతి ద్వారా తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు.గతంలో వచ్చిన పొరపాట్లను సవరించుకునే అవకాశం ఇప్పుడు అందుబాటులో ఉందని తెలిపారు.గ్రామ,మండల,జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు భూ భారతి పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిబద్ధతతో పనిచేస్తున్నాయని ఆయన వివరించారు.పలువురు రైతులు, మహిళలు పాల్గొని తమ సందేహాలను వ్యకపరిచారు.ప్రత్యక్షంగా స్పందించి రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు,ఆర్డీవో శ్రీనివాసులు, ఏఎంసి చైఉర్మన్ రాధిక దేశ్‌ముఖ్, ఏడిఏ రవీందర్‌నాయక్, పిఏసిఎస్ చైర్మన్ వే ములూరి రంగాచారి,కలగొట్ల కోటిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి,తహసీల్థార్ సురే ందర్‌రెడ్డి,ఎంపిడివో భూపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడిఎంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, రెవిన్యూ సిబ్బంది, అధికారులు,గ్రామస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# డిండిలో గాలి వాన తడిసిన వరి దాన్యం

## అనుకోకుండా ఒక్కొసారిగా వచ్చిందన్న రైతులు



డిండి, మేజర్‌న్యూస్ ; ప్రభుత్వం ఎర్పాటుచేసిన సిసి కేంద్రాల వద్ద దాన్యం అమ్మడానికి వచ్చిన రైతులు బుదవారం కురిసిన ఆకాల వర్షాల వల్ల కొంత దాన్యం తడిసి నష్టపోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. మూడు గం॥ల ప్రాంతంలో వచ్చిన ఆకాల వర్షాలు మండల పరదిలోని చేర్కుపల్లి, గోనబోయినపల్లి, గౌరారం తదిర కేంద్రాల్లో సైతం దాన్యం కొంతమేరకు తడిసిందని డిండి సహాకర సంఘం సిఇఓ వంగాల బాల్ రెడ్డి తెలిపారు. డిండి సిసి కేంద్రంలో మండల పరదిలోని బోగ్గుదోన , జేత్యతండ, కాల్యతండా రైతులు తమ దాన్యం అమ్మడానికి దాదాపుగా తేవడం జర్గింది. అనుకోకుండా వర్షాలు రావడం, కవర్లు అటు రైతుల వద్ద పిఎసియస్‌సి వద్ద కుడా వున్నాకాడికి అందించారని కాని, గాలి కప్పడానికి వీలులేకుండా చేయడంతో కొంత మేర నష్టం జర్గిందని ముఖ్యంగా మాజి ఎమ్‌పిటిసి పత్యానాయక్, తండు శ్రీనయ్య, దేవి, సీతారామ్, శివా తదితర రైతులు కొంత ఎక్కువ నష్టానికి గురైనట్లు తెలిపారు. పాపం సీతారామ్ క్రిందకెల్లి కవరు వున్న పైన వున్న కవరు గాలికి కోట్టుకుని పొవడం మరో కవరు కప్పడానికి వీలులేకుండా వుండడం తో దాన్యం పూర్తిగా తడిసిందని వర్షాం వెలిసిన తరువాత కూడా అందులోనుండి నీటిని తీస్తు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా వుండగా రైతులు అందరు ప్రభుత్వం తడిసిన దాన్యం సైతం కోని రైతులకు మేలు చేయాలని వారు కోరారు. అలాగే మండల వ్యాపితంగా వున్న సిసి కేంద్రాల వద్ద సరిపడ కవర్లు అందుబాటులో వుంచాలని ముందు జాగ్రత్త చర్యలు రైతులకు వివరించాలని, వ్వవసాయాదికారులు అందుబాలులో వుండాలని కోరారు. సిఇఓ బాల్ రెడ్డి మాట్లాడుతు, సహాకార సంఘం వద్ద వున్న కవర్లు మోత్తం ఇచ్చినా అవి సరిపోలేదని, కవర్లపై రాళ్లు వేసే లోపల అవి గాలికి లేచిపొవడంతో నష్టం జర్గిందని అన్నారు. రోజువారిగా వచ్చే దాన్యం వివరాలు రికార్డు చేస్తు వచ్చిన దాన్యం లిస్టు ప్రకారం కంటావేసి లారీలకు ఎతడ్తం జర్గుతుందని, రోజువారిగా ఈ రోజు సైతం డిండి నుండి రెండు లారీలు, చేర్కుపల్లి, గోనబోయినపల్లిలో సైతం ఓకోక్కలారి దాన్యం ఎత్తడం జర్గిందని తెలిపారు. ఇప్పటి వరకు 35 లారీలు ఎత్తామని ఇంకా రావల్సిన దాన్యం వుందని, డిండి, గోనకొల్, చేర్కుపల్లి తదిర గ్రామాల్లో ఇంకా రాలేదని, చాల వరకు దాన్యం వస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పార్శ్యాలిటి లేకుండా లిస్టు ప్రకారం కాంటచేసి ఎత్తడం జర్గుతుందని, కనీస వసతులు సాద్యమైనంత వరకు ఎర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎటోచ్చి రైతులకే నష్టం జర్గుతుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని, నస్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు. ప్రభుత్వం పెద్ద మన్సతో ఆలోచించాలని అందరం కోరుకుందాం.

# యాదగిరిగుట్ట పరిధిలో ఒక కేసు నమోదు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : బుధవారం ఉదయం 9:30 సమయంలో పోలీసు వారికి కళ్యాణ కట్ట దగ్గర ఉన్న డార్మెటరీ హాల్లో ఒక శవం పడి ఉన్నది. సమాచారం రాగా అట్టి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఒక గుర్తు తెలియని అమ్మాయి సుమారు 10 నుంచి 12 సంవత్సరాల వయసు గల ఒక అమ్మాయి చనిపోయి ఉన్నది. వెంటనే అట్టి శవమును భువనగిరి ఏరియా హాస్పిటల్‌కి శవ పరీక్ష నిమిత్తం పంపించడం జరిగింది. ఇట్టి విషయమై అక్కడ విధులు నిర్వహిస్తున్న గొల్లపల్లి సాయికుమార్ అనే వ్యక్తి నుండి దరఖాస్తు స్వీకరించి పోలీసు వారు విచారణ ప్రారంభించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారము మాజీ సర్పంచులు బండి కృష్ణ, టింగిల్ కార్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్బు యాదయ్య, బీమాగోని నర్సిహిమ్మ, ఎర్ర శంకరయ్య, పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య, బీమాగోని రాజారాం, ఉడుతల వాసుదేవ్, వంగేటి జంగారెడ్డి, ఎర్ర లక్ష్మణ్, బోయిని రాజు, గుగులోతు శ్రీహరి, పెద్దిరెడ్డి చిన్న యాదగిరి, రివెల్లి అశోక్, సంఘబంధం అధ్యక్షురాలు ఎర్ర అనిత, వి.బి.కేలు లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మే 4న నీట్ యుజి-2025 ప్రవేశ పరీక్ష

(మొదటిపేజీ తరువాయి)

వద్ద ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆమె ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడ ఎలాంటి తప్పు జరగకుండా పరీక్షలను సీరియస్‌గా తీసుకొని నిర్వహించాలన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందే వెళ్లి చూసుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డులో లొకేషన్‌తో సహా ముద్రించడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకుని పరీక్షలను సవ్యంగా రాయాలని తెలిపారు. నీట్ పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1442 ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరామిరెడ్డి, నీట్ పరీక్ష నోడల్ ఆఫీసర్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పోచంపల్లి మండలంలో

# పదవ తరగతి ఫలితాలలో 97.83 శాతం ఉత్తీర్ణత

### మండల్ టాపర్‌గా కృష్ణవేణి స్కూల్ విద్యార్థి జతిన్ 574 మార్కులు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : 10వ తరగతి వార్షిక పరీక్షలు - 2025 ఫలితాలలో భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా 97.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ పాఠశాలల్లో 4 పాఠశాలలు జడ్.పి.హెచ్.ఎస్ జూలూరు, వంకమామిడి, పెద్దగూడెం, జిబ్లాక్‌పల్లి పాఠశాలలో 100 శాతం ఫలితాలు సాధించాయి. 4 ప్రైవేట్ పాఠశాలలో 4 పాఠశాలల యందు 100 శాతం ఫలితాలు సాధించారు. బిసి రెసిడెన్సియల్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో అత్యధిక మార్కులు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి చెందిన బొమ్మ జతిన్‌కు 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచాడు. గౌతమి పాఠశాలకు చెందిన పి.రితిక, సరస్వతి పాఠశాలకు చెందిన జె.గీతకలు 563 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. బిసి రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి వెంకటేష్ 557 కులతో మూడవ స్థానంలో నిలిచాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లాయిపల్లికి చెందిన విద్యార్థిని కొమ్మన శ్రీజ 538 మార్కులు సాధించింది. మోడల్ స్కూల్ విద్యార్థి జి.షణ్మక ప్రియ 549 మార్కులు సాధించారు. మొత్తం 414 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 405 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో భాగంగా బాలురు 224 కి 221 ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 190 కి 184 ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 98.66 గాను, బాలికల ఉత్తీర్ణత శాతం 96.84 గాను, మొత్తం 97.83 ఉంది శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి పి.ప్రభాకర్ తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన శ్రీ కృష్ణవేణి స్కూల్ విద్యార్థికి ఎంఈఓ, పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు.

# చేనేత ఇక్కత్ పరిశ్రమపై అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : మే 2న భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో నిర్వహించే చేనేత ఇక్కత్ పరిశ్రమపై అవగాహన సదస్సును విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తడక వెంకటేశం అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచంపల్లి చేనేత ఇక్కత్ పరిశ్రమ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మే 2న పురపాలక కేంద్రంలోని పద్మశాలి సభ వేదిక వద్ద నిర్వహించే పోచంపల్లి చేనేత ఇక్కత్ పరిశ్రమపై అవగాహన సదస్సుకు పార్టీలకు అతీతంగా చేనేత నాయకులు, కార్మికులు, పారిశ్రామికులు, వ్యాపారులు, అన్ని రాజకీయ పక్షాల చేనేత నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోచంపల్లి చేనేత ఇక్కత్ పరిశ్రమ పరిస్థితుల పై, చేనేత పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదికను రూపొందించి కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మెరుగు శశికళ, భోగ విష్ణు, చింతకింది రమేష్, చేనేత కార్మిక సంఘం డైరెక్టర్లు, చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి నివేషణ స్థలాలు ఇవ్వకపోతే పోరాటాలను ఉద్యృతం చేస్తాం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల మరియు పట్టణ సమితిల ఆధ్వర్యంలో నిరుపేదలకు నివేషణ స్థలాలు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వాళ్లందరికీ ఇవ్వాలని గత సంవత్సరం నుండి ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీని స్పందన లేదని ఈ రోజు తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రసంగిస్తూ భువనగిరి పట్టణానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములు హన్మాపురం బొమ్మాయిపల్లి ప్రభుత్వ భూములు వెంటనే నివేషణ స్థలాలకు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలు ఉదయం 9 గంటలకు ముట్టడి కార్యక్రమంలో పాల్గొని లోపలికి ఎవ్వరినీ వెళ్ళనీయకుండా గేటు వేసి దిగ్బంధనం చేసారు. సుమారు మూడు గంటలు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న సందర్భంగా నిర్బంధాన్ని ఉపసంహరించాలని పోలీసులు ఒత్తిడి చేశారు. సంబంధిత తాసిల్దారు వారు వచ్చేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని పోలీసువారికి తెలియజేశారు. తదుపరి తహసిల్దార్ వచ్చి స్థలాలు లేనటువంటి నిరుపేదలందరికీ హన్మాపురం భువనగిరి పట్టణానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములు రిజర్వ్ చేశామని నివేశన స్థలాలు ఇవ్వడానికి కలెక్టర్‌కి ప్రతిపాదనలు పంపామని తెలియజేశారు. అట్టి ప్రతిపాదన పత్రాన్ని కూడా అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివేషణ స్థలాలు త్వరలో ఇప్పిస్తామని చెప్పిన హామీ నిలబెట్టుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం భూములు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని స్థలాలు అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు అన్నింటిని కాపాడాలని బూ ఆక్రమణ దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఎర్రజెండాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తూపుల అభిలాష్, సిపిఐ నాయకులు దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, చింతల మల్లేశం, ఎండి బాబా, ఎస్ కే అమీర్, బాలమణి, అలివేలు, అస్మా బేగం, ఉమారాణి పాల్గొన్నారు.

# నూతన వధూ-వరులను ఆశీర్వదించిన కట్టెబోయిన అనిల్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, ఎస్ఆర్ గార్డెన్ హాలియా పట్టణం, సాయిప్రతాప్‌నగర్.. చిమట శ్రీనివాస్ యాదవ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూ –వరులను ఆశీర్వదించిన ఎ.కె. ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్. ఈ కార్యక్రమం లో చిల్కాపురం గ్రామ మాజీ సర్పంచ్ తుడుం రమణ ముత్తయ్య, గౌరైలకాపారుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, సీనియర్ నాయకులు పసుల సోమయ్య యాదవ్, హెూం గార్డ్ కట్టెబోయిన అయ్యప్ప, బోరిగొర్ల శ్రీనువాస్ యాదవ్, మన్నెం కోటి, మహేష్ యాదవ్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి

## – కలెక్టర్ హనుమంతరావు

## – నాణ్యమైన విద్యను భోధించాలి

## – బడిబాటలా డ్రైవ్ చేపట్టాలి

## – అంగన్‌వాడి సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మహిళాశిశు సంక్షేమ శాఖను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కొండాపురం నర్సింహారావు ఆధ్వర్యంలో పదవి విరమణ చెందుతున్న ఐ.సి.డి.ఎస్. ఉద్యోగులైన ఏసీడీపీఓ కె.రమ, సూపర్వైజర్ డి.ఊర్మిళ లను కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానిస్తూ శేష జీవితాన్ని ఆనందంగా గడపా లని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిరుపేదల పిల్లల సంక్షేమం కోసం అంగన్‌వాడి కేంద్రాలకు రూపకల్పన చేసిందని, పరిపూర్ణ వంతమైన ఆరోగ్యాన్ని అందించాలనే దృఢమైన సంకల్పంతో అంగన్‌వాడి కేంద్రాలను నిర్మిస్తు న్నదని, సంక్షేమ ఫలితాలు రాబట్టేందుకు, సత్ఫలితాలను అందించేందుకు శాఖ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలన్నారు. అంగన్‌వాడిలను బలోపేతం చేయడమే కాకుండా పునఃర్జీవనం కల్పిస్తూ చిన్నారుల సంఖ్య పెంచేందుకు విద్యతో పాటు ప్రేమ ఆప్యాయతలు పంచుతూ ఆకట్టుకొని, నిర్విరామంగా అంకిత భావంతో పనిచేయా లన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారుల ఆటపాటలతో, విద్యలో రాణించాలన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రె స్ ప్రభుత్వం ధ్యేయమని 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలపూడి యోహాన్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుకు చెందిన నమ్మోజు



లక్ష్మాచారికి సిఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.60 వేల విలువ గల చెక్కులను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు ఆదేశాల మేరకు యోహాన్ లబ్ధిదారునికి చెక్కును అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ పట్ల లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పెద్దరాపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, కోలపూడి కాంతయ్య,బండి నాగేశ్వర రావు, తుపాకుల శ్రీను, ముప్వ బాబు, గౌర్రె నరసింహా, కోటి, జింకల నర సింహా, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్,నిఖిల్, విక్రమ్, నాగరాజు, అనీఫ్ పాల్గొన్నారు.

# పిచ్చయ్య మృతి బాధాకరం



కోదాడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ తండ్రి పిల్లుట్ల పిచ్చయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందినారు. హుస్సేన్ తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆయన మృతదేహానికి ఇవాళ అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇచ్చే మృతి బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంటిపులి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఖదీర్, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, డేగ శ్రీధర్, రజనీకాంత్, రఘు, నాగరాజు, సంజయ్, రాంబాబు ఉన్నారు.

# పేదల ఆప్తురాలు పశ్య కన్నమ్మ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః పేదల ఆప్తురాలు పశ్య కన్నమ్మ అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సిపిఐ నాయకురాలు పశ్య కన్నమ్మ మృతి చెందడంతో వారు ఆమె మృతదేహంపై పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహి ళా వైద్యురాలి కోసం, వితంతవుల పెన్షన్ కోసం, మహిళల ఆర్ధిక స్వావలంబన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని, అరుణ అసఫ్ అలీభవన్‌లో మహిళల కోసం అనేక అంశాలు శిక్షణా తరగతులు నిర్వహిస్తూ,సర్టిఫికెట్లను అందచేస్తూ వాళ్ల స్వశక్తితో వాళ్లు బతికేలా జీవనోపాధి కల్పించేందుకు మార్గం ఏర్పాటు చేశారన్నారు. పశ్య కన్నమ్మ మరణం సిపిఐ పార్టీకి, మహిళలకు తీరనిలోటని వారు అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యయనారాయణ, మండవ వెంకటేశ్వర్లు, సోమగాని కృష్ణ, దొడ్డ వెంకటప్పయ్య, బొల్లు ప్రసాద్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, సాయిబ్‌బెల్లి, రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

# జగత్‌పల్లి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో బుధవారం బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు ఆవుల మచందర్ తల్లి ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కేసారం కృష్ణారెడ్డి, బైరు వెంకటేష్ గౌడ్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని కలకోవ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు నాయకుడు మండవ శాంతి బాబు, భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడం, వారి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిసి వేసింది. ఈ సందర్భంగా ఎన్నారై బెల్లంకొండ రవి బుధవారం శాంతి బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్య పడవద్దు అని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శాంతి బాబు కుమార్తె కార్తీకాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి శ్రీరాములు, కమ్యూనిస్టు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం

మునగాల, మేజర్‌న్యూస్ : కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో లో విధులు నిర్వహిస్తూ, విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి 190 మంది సభ్యులు స్పందించి, రాంబాబు గౌడ్ అకాల మరణం చెందిన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 57000/- రూపాయలు, ఆర్థిక సహాయ సహకారాలు బుధవారం అందించినారు. ఈ కార్యక్రమములో తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు, వల్లపుదాసు శ్రీనివాస్ గౌడ్, మండవ అంజయ్యగౌడ్, గుండు అంజయ్యగౌడ్, కొండా రాంబాబు గౌడ్, కారింగుల నాగయ్య గౌడ్, నారగాని కృష్ణ గౌడ్, గుణగంటి సుధాకర్ గౌడ్, గుడుగుంట్ల రామకృష్ణ గౌడ్, నారగాని అంజి గౌడ్, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ప్రజా సమస్యల పరిష్కారానికే ఎమ్మెల్యే అధికారిక నివాసం

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

- మొదటి రోజే ఇందిరమ్మ ఇళ్లుపై నాయకులతో సమీక్ష
- పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి
- ఇందిరమ్మ ఇళ్లు విషయంలో ఎవరు తప్పు చేసిన సహిందేది లేదు





మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికే ఎమ్మెల్యే అధికారిక నివాసం ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తెల్లవారు జామున బ్రహ్మ ముహూర్తంలో మునుగోడు మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో ఎమ్మెల్యే అధికారిక నివాసంలో అదనపు గదుల నిర్మాణంతో పాటు ఆధునీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ఎమ్మెల్యే అధికారిక నివాసం పార్టీకి, వ్యక్తికి సంబంధించింది కాదన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు అందించడానికి, పేదల సమస్యలు బాధలు చెప్పుకోవడానికి వేదిక అన్నారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజల సమస్యలు చర్చించడానికి, అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడానికి మీటింగ్ హాల్, వ్యక్తిగత సిబ్బందికి అదనపు గదుల నిర్మాణం, క్యాంపు కార్యాలయ ఆవరణలో సిసి పనుల నిర్మాణంతో పాటు గౌరవ శాసనసభ్యులు నివసించడానికి వీలుగా భవనాలను ఆధునికరించమన్నారు. అనంతరం ఇందిరమ్మ గృహాల మంజూరు అంశంపై నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్లో నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు.పార్టీలకుతితీతంగా అర్హులైన నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఎంపికలో ఎవరు తప్పు చేసిన సహిందేది లేదనీ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో నిజమైన లబ్ధిదారుల పేర్లు రావడం లేదని, ఆటో, ట్రాక్టర్, కారు నడుపుకుంటూ జీవనం కొనసాగించే పేదవాళ్ళకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కష్టమైందని మండలాల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మొదటి విడతగా అత్యంత నిరుపేదలైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తర్వాత విడతల వారీగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఆధునికరించిన అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, టిపీసీసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోటి నారాయణ, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పబ్బు వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ లు పోలు వెంకట్ రెడ్డి, ఆకుల ఇంద్రసేనా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, జిల్లా అధికారులు నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఘట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్, లింగస్వామి యాదవ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న, వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ఎంపీ



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లిలో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్రెసెస్ కంపెనీలో పేలుడు జరిగినటువంటి ప్రదేశాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఎంపీ చామల అక్కడ జరిగినటువంటి తీరును కంపెనీ యాజమాన్యంతో చర్చించి, చనిపోయినటువంటి బాదితులకు ఎక్స్‌గ్రేషియా దగ్గరుండి ఇప్పించడం జరిగింది. అలాగే క్షతగాత్రులకు సరైనటువంటి వైద్యం అందే వరకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని ఎంపీ చామాల కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సినటువంటి బాధ్యత కంపెనీ మీద ఉందని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ కంపెనీకి సంబంధించి ముందు జరిగినటువంటి సంఘటనలు ఇప్పుడు జరిగినటువంటి సంఘటనలు అన్నీ కూడా మొత్తం పార్లమెంటరీ బోర్డుకు కంప్లైంట్ చేస్తానని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా హెచ్చరించడం జరిగింది. ఘటన జరిగిన తీరు చాలా బాధ కలిగించిందని ఆవేదన కలిగించిందని చనిపోయినటువంటి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఆద్య నవనీత్ సిరి పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు

**- నూజివీడు సీడ్స్ టిఎస్ఎల్ ఎం.సైదులు**



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆద్య నవనీత్ సిరి పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు సాధించాలని నూజివీడు సీడ్స్ టిఎస్ఎల్ ఎం.సైదులు రైతులకు సూచించారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ మణికంఠ ట్రేడర్స్‌లో అక్షయ తృతీయ సందర్భంగా నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో నూతన పత్తి విత్తనాలతో విక్రయాల సందర్భంగా రైతులతో కలిసి కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు, డీలర్స్ వచ్చి మంచిరోజు కావడం వలన ఆద్య, నవనీత్, సిరి పత్తి విత్తనాలను కొనుగోలు చేసినారు. కొనుగోలు చేసిన ప్రతి రైతు నచ్చిన ప్రతి విత్తనాలు(ఆద్య, నవనీత్, సిరి) లభించడంతో చాలా సంతోషము వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్.రవీందర్ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు నరసింహ, సతీష్ రెడ్డి, ఏడుకొండల్ పాల్గొన్నారు.

# పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణె ఉమా మహేశ్వరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు, ఆధ్వర్యంలో తూములూరి తులసి మహాలక్ష్మిఅచ్యుత జనార్ధన్ రావుద్వితీయ పుత్రిక శ్రీ వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా బుధవారం బస్టాండ్‌లోని యాచకులకు మరియు పాదచారులు బిర్యానీ పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోగుపర్తి హైమావతి, ఓరుగంటి స్వాతి, గన్నవరపు కనకమహాలక్ష్మి. రాయపూడి సునీత, ఊటుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా బంగారం దుకాణాల్లో సందడి



కోదాడ, మేజర్‌న్యూస్ : అక్షయ తృతీయ సందర్భంగా బుధవారం కోదాడలో కొనుగోలుదారులతో బంగారం దుకాణాలు కళకళలాడాయి. కోదాడ పట్టణంలో అతిపెద్ద షో రూమ్ అయినా ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యూయలరీస్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఫ్రీ అంటూ ప్రత్యేకమైన ఆఫర్ పెట్టడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బంగారాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్ లు మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాలుగా కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నూతన డిజైన్లతో వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, ఆదరణను పొందుతున్నామని తమను ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వజ్రాభరణాలపై ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

## - మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## - కిష్టాపురంలో ఘనంగా పెద్దమ్మ తల్లి నూతన గుడి నిర్మాణ విగ్రహ ప్రతిష్ట వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలనీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి నూతన గుడి నిర్మాణ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పూజారులు శాలువాతో ఘనంగా సత్కరించినారు. ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి పండుగ వేడుకలు గ్రామంలో ముదిరాజు లు అంత కలిసి అత్యంత వైభవంగా నిర్వహించినారు. గ్రామస్థులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పల్లకీ సేవ, బోనాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లిని ప్రార్థించికున్నారు. సంగీతం, నృత్య కార్యక్రమాలతో గ్రామం పండుగ వాతావరణంలో నిండి పోయింది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పూజారులు పాల్గొని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువత కలిసి ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం,గ్రామ శాఖ అధ్యక్షుడు నందిపాటి వెంకన్న, మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న,తాజా మాజీ ఉప సర్పంచ్ ఆకుల అనిల్, ముదిరాజ్ సంఘం సభ్యులు బంధమీది కృష్ణ, ఏనుగుల ముత్యాలు, బొమ్మకంటీ అశోక్, సైదులు బంధమీది స్వామి, నక్కరగొని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి

## మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు

కోదాడ, మేజర్‌న్యూస్ : వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఎ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



యాగమూర్తులకు

హారతిస్తున్న పూజారి

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో



బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# క్షతగాత్రులకు సరైనటువంటి వైద్యం అందే వరకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలి

## ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం కాటేపల్లిలో ఉన్న ప్రీమియర్ ఎక్స్‌ప్రెస్ కంపెనీలో పేలుడు జరిగినటువంటి ప్రదేశాన్ని లిభువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐల్లయ్య ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఎంపీ చామల అక్కడ జరిగినటువంటి తీరును కంపెనీ యాజమాన్యంతో చర్చించి చనిపోయినటువంటి బాధితులకు ఎక్స్‌గ్రేషియా దగ్గరుండి ఇప్పించడం జరిగింది. అలాగే క్షతగాత్రులకు సరైనటువంటి వైద్యం అందే వరకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని ఎంపీ చామాల కోరడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సినటువంటి బాధ్యత కంపెనీ మీద ఉందని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ కంపెనీకి సంబంధించి ముందు జరిగినటువంటి సంఘటనలు ఇప్పుడు జరిగినటువంటి సంఘటనలు అన్నీ కూడా మొత్తం పార్లమెంటరీ బోర్డుకు కంప్లైంట్ చేస్తానని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా హెచ్చరించడం జరిగింది. ఘటన జరిగిన తీరు చాలా బాధ కలిగించిందని ఆవేదన కలిగించిందని చనిపోయినటువంటి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మాల్ మార్కెట్లో జూపల్లి ప్రభాకర్ అంత్యక్రియలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌కు చెందిన జూపల్లి ప్రభాకర్ సోమవారం సాయంత్రం గుండెపోటుతో హైదరాబాదులో మరణించారు. ఆఫీస్‌లో పనిచేసే వాళ్లు కింద పడిపోయిన ప్రభాకర్‌ను వెంటనే కారులో హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు వాళ్ళు



తెలిపారు. హాస్పిటల్‌లో చెకింగ్ చేసిన డాక్టర్లు అప్పటికే పల్స్ పడిపోయి చనిపోయినట్లు తెలిపారు. మంగళవారం మాల్ మార్కెట్లను వారి స్వగృహంలో బంధువుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. వాసు ఐ కేర్ సికింద్రాబాద్ వాళ్లు కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాలను తీసుకెళ్లారు. నేత్రాలను అవయదానం చేయడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అంతిమ యాత్రలో ప్రభాకర్ సుజాత కుటుంబ సభ్యులు, స్కూల్ క్లాస్‌మెట్స్, కాలనీ ప్రజలు, తిరుగండ్ల పెల్లి స్నేహితులు, తదితరులు ఉన్నారు. ప్రభాకర్‌కి భార్య సుజాత, కుమారుడు సాయి తేజ, కుమార్తె అంజలి, ఉన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశు లైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# 1962 పశువైద్యశాల సంచార వెహికల్

## ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ భాగేష్ మిశ్రా



చండూరు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గం 1962 సంచార పశువైద్యశాల వెహికల్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ భాగిష్ మిశ్రా ప్రోగ్రాం మేనేజర్ నసిరుద్దీన్, నల్గొండ జిల్లా ఇంచార్జ్ యల్లావుల మధు తనిఖీ చేశారు. తదనంతరం వెహికిల్‌లో ఉన్నటువంటి మెడిసిన్‌ల గురించి తెలుసుకొని రిజిస్టర్లు చెక్ చేయడం జరిగింది. వేసవికాలం మూగజీవాలకు ఎద్దులకు . గొర్రెలకు మేకలకు. సరైన పోషణ దొరక్కకుంటే ఏ రకాల వ్యాధులు సంక్రమించే ప్రమాద ఉందో ఆ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో వెహికల్ సిబ్బంది డాక్టర్ మహిధర్ రెడ్డి, పెరవిట్ శర్మన్ పైలెట్ లింగస్వామి హెల్పర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### మేడే స్ఫూర్తితో...

# కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటనకు సిద్ధంకండి

## దోటి వెంకన్న ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు

చండూరు, మేజర్‌న్యూస్ : కార్మిక త్యాగదనుల రక్తంతో తడిసి ఎగిరిన మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనకు సిద్ధం కావాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం చండూర్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవ నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల ఫలితంగా కార్మిక వర్గం సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి రూపొందించుకున్న 44 కార్మిక చట్టాలను సవరణల పేరుతో దోపిడి గుత్త పెట్టుబడిదారులకు కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ 29 కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేస్తూ నాలుగు కోడ్ లుగా విభజించి కోటానుకోట్ల అసంఘటిత కార్మికవర్గానికి ఇలాంటి హక్కులు వర్తించకుండా చేసే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం దిగుతుందని మండిపడ్డారు. హక్కులు బిక్ష కాదని, దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న రాజ్యాంగ చట్టబద్ధ హక్కులని అన్నారు. మేడే సందర్భంగా కార్మికుల ప్రతి అడ్డాలలో ఎర్రజెండా ఎగరవేస్తు సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెల్ల శీను, ఆలేటి జగన్, భూతరాజు శీను, చందం మధు, కారింగు శ్రీను, బలుసుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ మండలంలో రైతుల అవస్థలు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలో ధాన్యం కొనగోలు కేంద్రాలకు లారీలు రాక కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. వచ్చిన లారీలను మిల్లర్లు దిగుమతి చేసుకోకుండా సతాయిస్తున్నారని నిర్వాహకులు అంటున్నారు. తేమ శాతం వచ్చినా రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో రైతుల సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలోని జిన్నాయిజింత కొనుగోలు కేంద్రం నుండి ఆంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద సాయితేజ రైస్ మిల్లుకు 2రోజుల క్రితం 3ధాన్యం లారీలు వెళ్ళగా మిల్లులో కాలి లేదు, మేం దించుకోము తిరిగి వెళ్ళండి అని మిల్లు యజమాని అంటున్నాడని కేంద్ర నిర్వాహకులు అంటున్నారు. దీంతో రైతులు బుధవారం కొనుగోలు కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేసే ప్రయత్నం చేయగా పిఏసిఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పి అధికారులతో మాట్లాడి లారీలు వచ్చే విధంగా, కొనుగోల్లు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేవని లారీల సమస్య తీర్చి తమ ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోళ్లు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఈదమ్మ గుడికి విరాళం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు

## వద్ధ్య రమేష్ ఒక లక్ష 16 వేలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజక వర్గానికి చెందిన కాంటెస్ట్ ఎమ్మెల్యే వద్ధ్య రమేష్ చాకలి శేరిపల్లి గ్రామంలోని ఈదమ్మ గుడి నిర్మాణానికి 1,16,000 విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మాచర్ల శ్రీశైలం, బోల్లగొని మల్లయ్య, ఉడతల శ్రీను, ఆకుల శ్రీను, వడ్డేపల్లి వెంకటయ్య, బూడిది శ్రీశైలం, పగడాల వెంకటయ్య, పగడాల యాదయ్య, పగడాల రమేష్, బూడిది శ్రీకాంత్, బూడిది మల్లేష్, బూడిది శ్రీకాంత్, చిన్న, బూడిద రాములు, బూడిది నరేష్, బూడిద లింగం, బూడిది శివ ఉన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

## – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః మిర్యాలగూడ మున్సిపాలిటిని ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లతో క లిసి పబ్లిక్ హెల్త్ అధికారులు, డిజైనింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు, మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు.మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలను చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు మున్సిపల్‌శాఖ సంయుక్తంగా చేపట్టిన అమృత్ 2.0 పథకం కింద త్రిపురారం కంపసాగర్ చెరువు పెద్దదేవులపల్లి రిజర్వాయర్ నుండి మిర్యాలగూడ మండ వాటర్ ట్యాంకు వద్ద వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌తో పాటు పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మిర్యాలగూడ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో పెద్దదేవులపల్లి రిజర్వాయర్ అప్పటి చెరువు నుండి పట్టణానికి పైపులైన్ ద్వారా 10 ఎంఎల్‌డి నీటితో పాటు మిషన్‌భగీరథ ద్వారా మరో 10 ఎంఎల్‌టి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 48 వార్డులు ఉన్నాయని, 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణంలో 1,09,891 మంది జనాభా ఉండగా ప్రస్తుత జనాహా 1,33,000 పెరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో 20 ఎంఎల్‌డి (20 లక్షల లీటర్ల)ను తీసుకునేందుకు అమృత పథ కం కింద రూ.23.40 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేస్తూ పనులను పబ్లిక్ హెల్త్ అధికారుల ద్వారా చేపట్డం జరుగుతుందన్నారు. డాక్టర్స్ కాలనీలో చెత్తతో పాటు సూదులు, ఇతర సర్జికల్ వేస్టేజ్ మున్సిపాలిటి ఆటోలలో వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారికి నోటీసులు అందచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సిపిఓ మాన్యనాయక్ పదవి విరమణ సన్మానం

నల్గొండ జిల్లా బ్యూరో



నల్గొండ లాంటి జిల్లాలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేసి పదవి విరమణ పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన సిపిఓ మాన్యనాయక్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఇటు సిపిఓగా, అటు ఈడి ఎస్‌సి కార్పొరేషన్‌గా ప్రత్యేకించి రాజీవ్ యువ వికాసం కింద ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు స్వీకరించేందుకు కృషి చేసిన సిపిఓ అభినందనీయులని అన్నారు. నల్గొండ లాంటి పేద జిల్లాలో పేద ప్రజల కోసం పనిచేయడం సంతోషకరమన్నారు. పదవి విరమణ తర్వాత శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజకుమార్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరన్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, నూతన సిపిఓ శామ్యూల్, పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వరరావు హాజరయ్యారు.

# దరణిలో లోపాలను సరిదిద్దుతూ భూ భారతిని తీసుకవచ్చాం

## – జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః ధరణిలో ఉన్నటువంటి అనేక లోపాలను సరిదిద్దుతూ భూ భారతిని తీసుకరావడం జరిగిందని జిల్లా కలెక్టర్ తే జస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టానికి సంబంధించి అవగాహన సదస్సులో కలెక్టర్ నందలాల్ పవార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చట్టం గురించి ముందుగా మండల తహసీల్దార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని అక్కడ భూ భారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలియజేశారు. అన్ని సమస్యలకు ఈ చట్టం పరిష్కార మార్గాన్ని చూపుతుందని ప్రజలు



పూర్తి సహకారాన్ని అందించి వారికి ఉన్నటువంటి భూ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక క్వీన్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల చైర్ పర్సన్ బండి వీణఅనిల్‌కుమారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో 50 శాతం పైగా విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచనట్లు తెలిపారు.గత పది సంవత్స రాలుగా క్వీన్స్ పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధిస్తూ ఈ సంవత్సరం కూడా విజయాన్ని అందుకున్నట్లు సంతోషంగా ఉందన్నారు.సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల చైర్ పర్సన్‌తో పాటు పాఠశాల డైరక్టర్ ఎస్.లక్ష్మి అభినందించారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 36 సంవత్సరాల సర్వీసులో ఒక్క షోకాజ్ నోటీస్ తీసుకోకపోవడం అభినందనీయం

## - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం - మునుగోడు మండల అభివృద్ధి అధికారి పదవి మహొత్సవం - ఘనంగా ఎంపీడీవో టి.శాంత కుమారి పదవి విరమణ వేడుకలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : 36 సంవత్సరాల ఉద్యోగ సర్వీసులో ఒక్క షోకాజ్ తీసుకోకపోవడం అభినందనీయం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుదవారం మునుగోడు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో టీ.శాంత కుమారి పదవి విరమణ మహొత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో టీ.శాంత కుమారికి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ మహొత్సవం అనేది ఒక ఉద్యోగి యొక్క సుదీర్ఘ మరియు నిబద్ధతతో కూడిన సేవలను గుర్తించి, గౌరవంగా వీడ్కోలు చెప్పే కార్యక్రమం అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకువెళ్ళడానికి మండల పంచాయతీ అధికారులు కృషి ఎంతగానో ఉంటుందని తెలిపారు. అనంతరం జడ్పీ సీఈవో ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ వీధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి చేసిన సేవలు, బాధ్యతలు, విజయాలు ప్రయాణాన్ని గుర్తుచేసే వేడుక అన్నారు. మునుగోడు మండలానికి వచ్చిన 4 నెలలలో మండల అభివృద్ధి అధికారి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ప్రతి విషయంలో జిల్లా అధికారుల ఆదేశాలను పాటించి తనదైన శైలిలో నివేదికలు పంపించేవారన్నారు. వీధి నిర్వహణలో కృషి, పట్టుదల, అంకిత భావంతో చేసిన సేవలు పదవి విరమించిన వారి సేవలు జ్ఞాపకాలుగా మిగిలిపోతా యన్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పదవి విరమణ మహొత్సవాన్నీ ఘనంగా నిర్వహించిన అధికారులకు సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ మండల పంచాయతీ అధికారులు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ మేకల విజయ్ భాస్కర్, మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఇజిఎస్ ఇంచార్జి ఏపీఓ ఇండ్ల నాగరాజు, ఈసి జీడిమడ్ల రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు చారి, అలివేలు, నవనీత, కంప్యూటర్ ఆపరేటర్ నర్సింహ, జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు చిత్రం రమేష్, పి.రాజశేఖర్ రెడ్డి, గీత, సరిత, పుష్పలత, శ్రీనివాస్ లింగ స్వామీ, వెంకటేష్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.






